పసలదీవిలో ధనుర్మాస ఉత్సవాలు

నరసాపురం రూరల్: సకల వేదముల సారము తిరుప్పావై అని, గోదాదేవి అందించిన తిరుప్పావై పాశురాలతో సర్వ వేదాల సారం ఇమిడి ఉందని శ్రీమాన్ ముడుంబై వెంకటాచార్యులు అన్నారు. నరసాపురం మండలంలోని పసలదీవి రామాలయంలో ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు ఆదివారం నాటికి 15వ రోజుకు చేరుకున్నాయి. ప్రతి రోజూ ఉదయం 6.30 నుండి 7.30 వరకూ జరిగే ప్రవచనాల కార్యక్రమాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటున్నారు. నిత్యం తిరుప్పావై గురించి అనేక అంశాలను భక్తులకు వివరిస్తున్నారు.


పసలదీవిలో ధనుర్మాస పాశురాన్ని వివరిస్తున్న శ్రీమాన్ ముడుంబై వెంకటాచార్యులు

వేగంగా హిందూ శ్మశానవాటిక అభివృద్ధి

- రూ.1.98 కోట్లతో గోదావరిగట్టున నిర్మాణం
- అధునాతన సౌకర్యాలు ఏర్పాటు


వేగంగా సాగుతున్న హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు

నరసాపురం: గోదావరిగట్టున కొండాలమ్మగుడి సమీపంలో ఉన్న హిందూ శ్మశానవాటిక అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.98 కోట్లతో అధునాతన సౌకర్యాలతో శ్మశానవాటిక నిర్మిస్తున్నారు. పట్టణంలో ప్రధానమైన ఈ శ్మశానవాటిక గతకొంత కాలంగా అధ్వానంగా తయారైంది. గత మున్సిపల్ పాలకవర్గాలు ఈ సమస్యపై పట్టించుకోకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. చుట్టూ చెత్త, దుర్గంధంతో దహన సంస్కారాలు చేయడానికి వచ్చేవారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి షెడ్డుగానీ, దహన సంస్కారాలు, స్నానాలు చేయడానికి ఎలాంటి సౌకర్యాలు లేవు. ఇక వర్షం వస్తే పరిస్థితి దారుణం. శ్మశానవాటికకు వెళ్లే రోడ్డుమార్గం కూడా పాడైంది. దీంతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు పూనుకుంది.

రూ.1.98 కోట్లతో నిర్మాణం

ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చొరవతో శ్మశానవాటికను స్మృతివనంగా అభివృద్ధి చేయడానికి నిర్ణయించి ఆరు నెలల క్రితం పనులు మొదలు పెట్టారు. దహన సంస్కారాలు కోసం గ్యాస్‌తో మండే చితిని, పక్కన పుల్లలతో కాల్చే చితిని వేర్వేరుగా నిర్మిస్తున్నారు. రెండు షెడ్డులు, చుట్టూ ప్రహరీ, గోదావరి వద్ద ప్రత్యేకంగా స్నానాల రేవు నిర్మిస్తున్నారు. శ్మశానవాటికకు వచ్చే రోడ్డును కూడా నిర్మిస్తున్నారు. పక్కనే ఉన్న స్థలాన్ని పార్కుగా అభివృద్ధి చేసి అందులో దహన సంస్కారాలకు వచ్చేవారు కూర్చోవడాని సిట్టింగ్, అలాగే మంచినీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. పార్కులో పూలమొక్కలు, చెట్లు వేసి అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. వీటికి సంబంధించి పనులు వేగంగా సాగుతున్నాయి.

ఇబ్బందులు లేకుండా నిర్మాణం



హిందూ శ్మశానవాటికను రూ.1.98 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయి. దహన సంస్కారంకోసం గ్యాస్ ఆధారిత యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నాం. పక్కన అన్ని వసతులతో పార్కును అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. చుట్టూ ప్రహరీ కూడా నిర్మిస్తున్నాం. మరో రెండునెలల్లో పనులు పూర్తవుతాయి.
– బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లి ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. 2023వ సంవత్సరం ఆఖరి రోజు కావడంతో అమ్మవారికి తమ మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు బారులు తీరారు. భక్తులు రాకతో అమ్మవారి ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

నరసాపురం: నరసాపురం నియోజకవర్గ వైఎస్సా ర్‌సీపీ మండల కమిటీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ మేరకు ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడిగా బూసరపు జయ, ఉపాధ్యక్షులుగా నడపన చిన్ని, ద్వారా హేమకుమార్, దీపాటి జానకీరాజు, చింతా మహా విష్ణు, మంగి నర్సింహస్వామి, పాలకోటి తాతారావు, జనరల్ సెక్రటరీలుగా అద్దంకి ఏసు, బూసి శంకరసుబ్బారావు, కలిదిండి రవితేజ, నన్నేటి శ్యామ్‌సుందర్, ఆరేపల్లి కిరణ్, కడియం రామకృష్ణ, బళ్ల రమేష్‌కుమార్, శిరిగినీడి వెంకటేశ్వరరావు, సెక్రటరీలుగా పెదశింగు శంకరం, ఇస్సాకు సత్యనారాయణ, గోపరాజు వెంకటేశ్వరరావు, పాలపర్తి బోసు, కంకిపాటి ప్రసన్న కుమార్, కొడమంచిలి ఆనందరాజు, దుర్గానంద్, భారతి విజయరాజు, తాడి సుబ్బన్న, అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్‌గా నిప్పులేటి సత్యనారాయణ, నిడమోలు ఉమ, వల్లభాని చంద్రశేఖర్, జిల్లెళ్ల వెంకటేశ్వరరావు, దిడ్ల రామకృష్ణ, తమరాడ విష్ణు, జాయింట్ సెక్రటరీలుగా ఇందుకూరి గవర్రాజు, జీళ్ల చిన్నా, మూపితిస్వామి, సిరం దుర్గరాజు, కామన బాబు, మార్లపూడి రాజశేఖర్, షేక్ బాజీ, గుత్తుల గవరయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా సిర్రా కోటేశ్వరరావు, బండ ప్రసాద్, ఎండీ ఇర్ఫాన్, గుబ్బల పెద్దిరాజు, పిల్లా శ్రీనివాస్, తోట సుబ్బారావు, దవళ పట్టాభి, పెదశింగు శేఖర్, వాటాల కొండ, కొప్పాడ వెంకటేశ్వరరావు, పెదశింగు సుబ్బారావు, కొప్పాడ గంగరాజు, కాళ్లకూరి శ్రీధర్, వేదాల ఆనందకుమార్, కె.తిమోతిపాల్, జి.షాలేమా న్‌రాజులను నియమించారు.

నరసాపురం మండలంలో నియామకాలు ఇలా

వైఎస్సార్ సీపీ నరసాపురం మండల అధ్యక్షుడిగా దొంగ మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా కలిదిండి సత్యనారాయణరాజు, నల్లి జయవర ప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా పులపర్తి త్రిమూర్తులు, కంకటాల పెద్దిరాజు, బందారు ఇస్సాకు, తిరుమాని శ్యామ్‌సుందర్, సెక్రటరీలుగా పోలిశెట్టి మధు, వి.నర్సింహస్వామి, పాకా భద్రం, ఒడుగు హేమంత్, అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్‌గా నేతల నాగేశ్వరరావు, పాడి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలుగా యర్రశెట్టి శ్రీనివాసరావు, పెనుమాల ముత్యాలరావు, గుబ్బల కోటేశ్వరరావు, సిద్దినీగి రామకృష్ణ, ఏలూరి సతీష్, ఒడుగు విష్ణు, బొక్కా వెంకటేశ్వరరావు, గుండుబోయిన వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కడలి శ్రీనివాస్, బొక్కా సోమేశ్వరరావు, మురాల సూర్యాచంద్రరావు, ఈదా నెహ్రూ, తోట కృష్ణ, పిట్టా కుమార్ రాజు, కేదాసు శోభనరావు, అంగడి ధర్మారావు, నామవరపు జాన్, కుడిపూడి శ్రీను, అయినపూడి బాపిరాజు, పాలమూరి వెంకటేశ్వరరావు, తనుకుల కుమార్‌రాజు, పులపర్తి సూర్యనారాయణ, ఇంజేటి సుగుణరావు, మైనం సత్యనారాయణ తదితరులను నియమించారు.

మొగల్తూరు మండలంలో

వైఎస్సార్ సీపీ మొగల్తూరు మండల అధ్యక్షుడిగా కర్రి ఏసుబాబు, ఉపాధ్యక్షులుగా రేవు రాంబాబు, పాలా లక్ష్మణరావు, కరింశెట్టి రాంబాబు, కొల్లాబత్తుల సత్యానందం, జనరల్ సెక్రటరీలుగా అందే వెంకటరానాయణ, మోకా నాగశంకరం, సెక్రటరీలుగా బొక్కా నాగరాజు, కౌనాల ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా కొప్పాడ గున్నయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా బొడ్డుపల్లి సుబ్బారావు, కవురు ఏడుకొండలు, పొన్నాల ముత్యాలు, పుచ్చకాయల ముక్తేశ్వరరావు, మంతెన శ్రీనివాసరాజు, లోకం రామమోహనరావు, విల్లూరి సువర్ణరాజు, తంగెళ్ల భాస్కరరావు, దొంగ మురళి, మల్లాడి రాజు, కందుల వీర్రాజు, మైలా అర్జునరావు, షేక్ అమీర్‌బాషా, కొల్లాటి నర్సింహస్వామి, దొంగ శ్రీమన్నారాయణ, కడలి మధుసూధన్, బాలం ప్రభాకర్, గూడపాటి జయరాజు, కుక్కల మోహన్‌రావు, కోడి మధన్, మోకా నారాయణరావు, అడ్డాల శివనారాయణ, తిరుమాని శ్రీను, విల్లూరి సురేష్, గుబ్బల సత్యనారాయణ, కొండేటి సత్యనారాయణ, దొంగ శ్రీను, తిరుమాని ఏసురాజు, గుబ్బల పెద్దిరాజు, కారుమంచి కృపాల్, గుండాబత్తుల జానకీరామయ్య, కాసాని ప్రసాద్ తదితరులను నియమించారు.

ఆకట్టుకున్న మెప్మా మార్కెట్ స్టాల్స్


లూథరన్ చర్చి వద్ద స్టాల్‌లో అమ్మకాలు సాగిస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని 216 జాతీయ రహదారి లూథరన్ చర్చి వద్ద పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపుల్లోని సభ్యులు సొంతంగా ఇంటి వద్ద తయారు చేసుకున్న వస్తువులను అమ్మకానికి పెట్టారు. లేసు అల్లికలు, లెదర్ బుట్టలు, వెదురు బుట్టలు, రెడీమేడ్ బట్టలు, పిండి వంటలు అమ్మకానికి పెట్టారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. పండుగ సీజన్ ఆదివారం కావడంతో జోరుగా అమ్మకాలు సాగాయి. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ అధికారి చిలకలపాటి మోహన్ మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునే ప్రయత్నం చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామని చెప్పారు. డ్వాక్రా గ్రూపు మహిళలు తాము తయారు చేసుకున్న వస్తువులను నేరుగా మార్కెట్ చేసుకోవడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. వారికి మార్కెట్ మెళకువలు అవవడతాయన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి స్టాల్స్ మరిన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఉద్యోగులు సోమాని భాస్కర్, కె.కృష్ణప్రసాద్, ఆర్.షణ్ముఖదేవి పాల్గొన్నారు.

రేపు గొందిలో జగనన్న ఆరోగ్య సురక్ష

నరసాపురం రూరల్: మండలంలోని గొంది గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యలమంచిలి పీహెచ్‌సీ వైద్యుడు వీసీహెచ్‌ఎస్ స్వరూప్ తెలిపారు. గతంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. దీంతో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గొంది గ్రామంలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన వైద్యులు వచ్చి రోగులను పరీక్షించి అవసరమైన వారికి మెరుగైన వైద్యం నిమిత్తం ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు తరలించి మంచి వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

గ్రామాల్లో నూతన సంవత్సర సందడి

పెనుగొండ: గ్రామాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. ఆదివారం ఉదయం నుంచి మాంసాహార దుకాణాలు వద్ద కొనుగోలుదారులు బారులు తీరారు. పెనుగొండ, ఆచంట మండలాల్లోని హోటల్స్‌లో ఆఫర్ల వెల్లువతో బిర్యానీ ప్రియులు పండుగ చేసుకున్నారు. దీంతో పాటు రంగురంగుల ముగ్గుల దిద్దడానికి రంగుల దుకాణాలు సైతం కిక్కిరిసి పోయాయి. వీటితోపాటు ఉదయం నుంచి మద్యం దుకాణాలు అన్నీ కిక్కిరిసిపోయాయి. రహదారులు అన్నీ రద్దీగా మారాయి.


పెనుగొండ: సిద్ధాంతంలో కబాబ్‌ల దుకాణం

బిరియానీ కౌంటర్ల వద్ద రద్దీ

పాలకొల్లు అర్బన్: నూతన సంవత్సర వేడుకలను పట్టణ, మండల ప్రాంతాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువజనులు బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. అలాగే దుకాణ సముదాయాలన్నింటా కొనుగోలుదారులతో రద్దీ కనిపించింది. పూలు, పండ్లు, స్వీట్లు, కేకుల కొనుగోలు చేశారు. అలాగే పలు ప్రాంతాల్లో బిరియానీ సెంటర్ల వద్ద రద్దీ కనిపించింది. పట్టణంలోని మసీదు సెంటర్ వద్ద బిరియానీ విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేశారు. దీంతో కొనుగోలుదారులతో రద్దీ కనిపించింది.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అచ్చుగట్లపాలెం బొర్రావారి తోట కాలనీ వాసులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అధ్వానంగా ఉన్న ప్రాంతాన్ని శుభ్రం చేసుకుని ఆ ప్రాంతం అంతా మెస్ వేసి వాకింగ్ ట్రాక్‌గా తయారు చేసుకున్నారు. అంతే కాకుండా ఆ కాలనీలో ఉన్న మూడు వీధులకు వేంకటాద్రి, నారాయణాద్రి, శేషాద్రి అని ఏడుకొండల స్వామి పేర్లు వచ్చేటట్లు ఏర్పాటు చేసుకున్నారు. కాలనీ ముందు భాగంలో ఏర్పాటు చేసిన కాషాయ జెండాను ఇటీవల సివిల్స్‌లో డీఎస్పీగా ఎంపికైన అభిషేక్ తండ్రి రావూరి చాచాతో ఎగురవేయించారు. అనంతరం స్టేజీ ఏర్పాటుచేసి యువతలు డాన్స్‌లు, ఆటలు, పాటలు పాడుకుంటూ రాత్రి 12 గంటలకు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటూ నూతన సంవత్సర వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. అలాగే వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు తటవర్తి సుధాకరరావు, మానెం బసవరావు, షేక్ పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


పాలకొల్లు అర్బన్: మసీదు వద్ద బిరియానీ కౌంటర్ వద్ద రద్దీ


పాలకొల్లు సెంట్రల్: నూతన సంవత్సర వేడుకల్లో కేకు కట్ చేస్తున్న బొర్రా వారి తోట కాలనీ వాసులు

క్లుప్తంగా

కొడమంచిలి సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ



కొడమంచిలి సొసైటీ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రైతుల అభ్యున్నతికి, సాగుకు అండగా ఉండేందుకు సహకార సంఘాలు సేవలు అందించాలని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆదివారం తూర్పుపాలెంలో కొడమంచిలి వ్యవసాయ సహకార పరపతి సంఘ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రైతుకు సాగును లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. దీనికి అనుగుణంగా సహకార సంఘాలకు రైతులకు ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచడంతో పాటు, రుణాలు విరివిగా అందించాలన్నారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, కోట వెంకటేశ్వరరావు, గణేషుల సుబ్బారావు, పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్ కుమార్, రుద్రరాజు శివాజీరాజా, పోలిశెట్టి వనమరాజు, యల్లమెల్లి రాజేస్, కొండేటి సురేస్, పుచ్చకాయల నాగార్జున, జక్కంశెట్టి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

టి.నరసాపురం: మహిళాభ్యున్నతి కోసం తపన స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయం అని మహిళలు పేర్కొంటున్నారు. ఆదివారం కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని తిరుమలదేవిపేట, శ్రీరామవరం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ నిర్వాహకురాలు రేణుక చౌదరి మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు, ఆర్థికంగా ఎదిగేందుకు తపన స్వచ్ఛంద సేవా సంస్థ చేయూతను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే తిరుమలదేవిపేట, శ్రీరామవరం గ్రామాల్లో 90 రోజుల పాటు కుట్టుశిక్షణ నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కుట్టు శిక్షణా కేంద్రాల్లో శిక్షణ పొందిన 80 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రఘు, అజయ్, శివ, గణేష్, సేవా సంస్థ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో ముందుండాలి

లింగపాలెం: క్రీస్తు బోధనల ప్రకారం ఇతరులకు ప్రేమను పంచి అందరూ సహోదరభావంతో కలసిమెలసి జీవించాలని ఏలూరు బిషప్ పొలిమెర జయరావు అన్నారు. ఆదివారం ములగలంపాడు విచారణలో ఫాదర్ ఈతకోట జీవరత్నం ఆధ్వర్యంలో పవిత్ర కుటుంబ మహోత్సవ కార్యక్రమం అత్యంతంగా ఘనంగా నిర్వహించారు. బిషప్ జయరావుచే ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిషప్ జయరావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో దైవ సేవకులు ముందుండాలన్నారు. దైవ సందేశాన్ని పరిపూర్ణంగా ఆచరించినప్పుడే నిజమైన భక్తులవుతారన్నారు. అందరూ తోటివారి పట్ల సోదరభావంతో మెలగాలన్నారు. యువత సమాజాభి వృద్ధికి చొరవ చూపాలన్నారు. సంఘస్తులు, ఫాదర్లు, పాస్టర్లు బిషప్ జయరావును ఘనంగా సన్మానించారు. ఫాదర్ పి.బాల, ఫాదర్ జీవరత్నం పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

చింతలపూడి: మండలంలోని మేటికొట్టివారి పాలెం గ్రామ శివారులోని పామాయిల్ తోటలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై ఆదివారం ఎస్సై కె.ప్రసాద్ ఆధ్వర్యంలో చింతలపూడి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.24550 నగదు, 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నిబంధనలు పాటించాలి

భీమడోలు: నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకుంటూ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని భీమడోలు సీఐ బీబీ రవికుమార్ ఆదివారం రాత్రి తెలిపారు. వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ సిస్టంలు, ఉపయోగించే తరుణంలో విధిగా ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి నిందితులను కోర్టులో హాజరుపర్చుతామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో లిక్కర్ సేవించడం పేకాట ఆడడం నిషేధమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 10 గంటలకు తర్వాత ఎటువంటి మ్యూజిక్ సిస్టమ్‌ను వాడవద్దన్నారు. ఆకతాయిలు, మితిమీరి ప్రవర్తించే యువతను, రోడ్డును చిందులు తొక్కే మందుబాబులను ఇష్టానుసారంగా వాహనాలను నడిపే వారిని చిత్రీకరించేందుకు వీడియో కెమెరాలను, డిజిటల్ కెమెరాలను ఉపయోగిస్తున్నామన్నారు.

ఆర్‌అండ్‌బీ రోడ్లకు మహర్దశ

- రూ.3 కోట్లతో లంకలకోడేరు–వెలివెల రోడ్డు పూర్తి
- పాలకొల్లు – మార్టేరు రోడ్డుకు రూ.25 కోట్లు మంజూరు



సుందరంగా నిర్మించిన లంకలకోడేరు - వెలివెల బీటీ రోడ్డు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు సబ్ డివిజన్‌లోని ఆర్‌అండ్‌బీ రోడ్లకు మహర్దశ పట్టింది. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోడ్ల సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో నిధులు మంజూరు చేశారు. వీటిలో 5 ఆర్‌అండ్‌బీ రోడ్లు టెండర్లు దశ పూర్తి చేసుకుని పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయి. వీటిలో రూ.3 కోట్లతో లంకలకోడేరు నుంచి వెలివెల వంతెన వరకు 5.6 కిలో మీటర్లు ఆర్ అండ్‌బీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. గొల్లగూడెం వద్ద 500 మీటర్లు సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. అలాగే రూ.1.20 కోట్లతో వెలివెల సచివాలయం వద్ద నుంచి పెదపేట మీదుగా గొల్లగూడెం ప్రాథమిక పాఠశాల వరకు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ రోడ్డు పనులు పూర్తికావడం వలన మండలంలోని వెలివెల, లంకలకోడేరు, ఆగర్రు, ఆగర్తిపాలెం, సగంచెరువు గ్రామ ప్రజలతో పాటు నరసాపురం మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుంది.

వేగంగా నిర్మాణాలు

లంకలకోడేరు నుంచి కొమ్ముచిక్కాల 6 కిలో మీటర్ల రోడ్డుకు రూ.2.5 కోట్లు, గుమ్ములూరు నుంచి వద్దిపర్రు 4.4 కిలో మీటర్లు రూ.2.40 కోట్లు, కుమ్మరిపాలెం నుంచి అబ్బిరాజుపాలెం మీదుగా భీమలాపురం రూ.1.50 కోట్లు పనులు ప్రారంభించాల్సి ఉంది. అలాగే కవిటం నుంచి పైడావ ఆర్‌అండ్‌బీ రోడ్డు రూ.3 కోట్లతో పూర్తి చేశారు. ఇదిలా ఉండగా రూ.17.70 కోట్లతో 19 కిలో మీటర్లు బీటీ రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరుకు సిద్ధంగా ఉంది. దీంట్లో పూలపల్లి వైఎస్సార్ జంక్షన్ నుంచి లాకుల వద్ద దేశాలమ్మ గుడి వరకు రూ.5.20 కోట్లతో సుమారు 2 కిలో మీటర్లు సీసీ రోడ్డు, అలాగే బ్రాడీపేట బైపాస్ రోడ్డు నుంచి ఆదిత్య కళాశాల డివైడర్ వరకు రూ.3 కోట్లతో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. కొమ్ము చిక్కాల నుంచి మడుగు పోలవరం వరకు రూ.1.50 కోట్లు, సాయి చిత్రాలయ నుంచి కాపవరం, పాలమూరు మీదుగా శివదేవుని చిక్కాల రింగ్ రోడ్డు రూ.5 కోట్లు, శివదేవునిచిక్కాల నుంచి తిల్లపూడి సుమారు 5కిలో మీటర్లు రూ.3 కోట్లు నిధులు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయి. అలాగే పాలకొల్లు నుంచి మార్టేరు వరకు సుమారు 12 కిలో మీటర్లు బీటీ రోడ్డుకు రూ.25 కోట్లు మంజూరై టెండర్ల దశలో ఉంది.

ఆర్‌అండ్‌బీ రోడ్ల పనులపై ప్రత్యేక దృష్టి



నియోజకవర్గంలో ప్రధానంగా ప్రజలకు ఎక్కువగా ఉపయోగపడే ఆర్‌అండ్‌బీ రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాను. ముఖ్యంగా పూలపల్లి నుంచి పాలకొల్లు దేశాలమ్మ గుడి, అలాగే బ్రాడీపేట బైపాస్ రోడ్డు నుంచి ఆదిత్య కళాశాల వరకు 3.5 కిలో మీటర్లు రూ.8.20 కోట్లు మంజూరుకు సిద్ధంగా ఉంది. ఈ సీసీ రోడ్లు పూర్తయితే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడుతుంది.ఈ నెలాఖరుకి పనులు పూర్తి చేయించాలనే సంకల్పంతో ఉన్నాను.

– గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పాలకొల్లు



లంకలకోడేరు - వెలివెల ఆర్‌అండ్‌బీ రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం (ఫైల్)

నేటి నుంచి శ్రీరామ పూజిత అక్షితల పంపిణీ



గుంపర్రులో అయోధ్య బాల రాముని అక్షతలు స్పృశిస్తున్న గ్రామస్తులు

యలమంచిలి: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రతి గడపకు అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ అక్షింతలు పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ మన్నే కుమారస్వామి తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి ఇప్పటికే శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ అక్షింతలు చేరుకున్నాయన్నారు. సోమవారం నుంచి ఐదో తేదీ వరకు అక్షితలు పంపిణీ ఉంటుందన్నారు. వాటిని తీసుకున్న వారంతా పూజా మందిరంలో వాటిని ఉంచి 22 వరకు శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటు విజయ మహామంత్రం పఠిస్తూ ఉండాలన్నారు. 22న అయోధ్యలో రామ ప్రతిష్ఠ పూర్తయిన తరువాత శిరస్సున ధరించాలని కుమారస్వామి కోరారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షితలకు మన ఇంట్లో బియ్యం, ఆవు నెయ్యి, పసుపుతో వృద్ధి చేసుకుని నిల్వ చేసుకోవచ్చునని ఆయన చెప్పారు. అలా నిల్వ చేసుకున్న అక్షితలను ఇళ్లలో శుభకార్యాలు జరిగిన సమయంలో వినియోగించుకోవచ్చునని ఆయన వివరించారు. 22న అయోధ్యలో రాముని మూలవిరాట్ ప్రతిష్ఠ జరుగుతుందని, ఆ రోజు సాయంత్రం తమ ఇళ్ల ముందు ఐదు అంతకన్నా ఎక్కువ దీపాలు వెలిగించి పూజలు చేయాలని కోరారు.

జనసేన నాయకులు సిగ్గు తెచ్చుకోవాలి

వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ బుడితి సుమన్‌కుమార్



నరసాపురం: పార్టీని పెట్టి 10 ఏళ్లుగా పక్కపార్టీ టీడీపీకి ఊడిగం చేస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఆపార్టీ నాయకులు సిగ్గు తెచ్చుకోవాలని వైఎస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ బుడితి సుమన్‌కుమార్ విమర్శించారు. పవన్ కల్యాణ్ స్టేజీ లెక్కి ఊగిపోతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల మన్ననతో గత ఎన్నికల్లో 151 సీట్లు తెచ్చుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై ప్రజలు తిరస్కరించిన పవన్ విమర్శలు చేయడం హాస్యాస్పందంగా అనిపిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో కూడా జనసేన అభ్యరస్థులు డిపాజిట్లు తెచ్చుకోలేకపోయారన్నారు. పవన్ కల్యాణ్ చంద్రబాబుకు కొమ్ము కాస్తూ పబ్బం గడుపుకోవడపై జనసేన కార్యకర్తలు కూడా ఆలోచన చేయాలని సూచించారు.

తాగునీటి సమస్యకు చెక్

- నూతన వాటర్ ప్లాంట్ ఆవిష్కరణతో సమస్య పరిష్కారం
- ఫిల్టర్ బెడ్‌తో పాటు 2 ఓహెచ్ఆర్ ట్యాంకులు ప్రారంభం....



ప్రారంభమైన నూతన వాటర్ ఫిల్టర్ ప్లాంట్

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు పట్టణ శివారు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. పట్టణంలో సుమారు 30 వేల జనాభా ఉన్న సమయంలో నిర్మించిన ఫిల్టర్ బెడ్ నేడు సుమారు లక్ష జనాభాకు చేరుకున్న సమయంలోనూ నేటికీ ఇదే ఫిల్టర్ బెడ్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. దీంతో శివారు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు తాగునీరు ప్రధాన సమస్యగా పరిగణించింది. తాగునీటి సమస్యను పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం సుమారు రూ. 15 కోట్లతో నూతన ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేపట్టింది. గత రెండు నెలలుగా పైప్‌లైన్ పనులను పరిశీలించి నీటిని పరీక్షలకు పంపించి తుది నివేదికలు రావడంతో రెండు రోజులు క్రితం ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు.

మనిషికి 135 లీటర్లు

ఇంజినీరింగ్ అధికారుల లెక్క ప్రకారం ప్రతీ మనిషికి 135 లీటర్లు తాగునీటిని అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న పాత ఫిల్టర్ బెడ్ ద్వారా 90 లక్షల లీటర్లు సరఫరా అవుతుంది. పట్టణంలో జనాభా సుమారు లక్షకు చేరుకోవడంతో తాగునీటి సమస్య పెరిగింది. దానితో నూతన ఫిల్టర్ బెడ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించింది. ఈ నూతన ఫిల్టర్ ప్లాంట్ సామర్థ్యం రోజుకు కోటి 10 లక్షల లీటర్లు అందిస్తుంది. రెండు ఫిల్టర్ ప్లాంట్‌ల ద్వారా రోజుకు మొత్తం 2 కోట్ల లీటర్లు తాగునీరు సరఫరా అవుతుంది. ప్రస్తుతం పట్టణంలో వాటర్ వర్క్స్, యడ్లబజారు సెంటర్, బీఆర్ఎంబీ స్కూల్ ప్రాంగణంలో ఓహెచ్ఆర్‌లు ఉన్నాయి. నూతన ఫిల్టర్ ప్లాంట్ ప్రారంభంతో పాటు బెత్లహంపేట, హౌసింగ్ బోర్డు కాలనీల్లో మరో రెండు ఓహెచ్ఆర్‌లు కూడా ఏర్పాటు చేశారు. ఈ నూతన ప్లాంట్ ప్రారంభం అవ్వడంతో మొత్తం ఐదు ఓహెచ్ఆర్ ట్యాంకులు ఉన్నాయి. దానితో శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఎప్పటి నుంచో పెద్ద సమస్యగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారమైంది.



నూతన వాటర్ ప్లాంట్ బెడ్

నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పట్టణంలో పర్యటిస్తున్న సమయంలో వార్డుల్లోని ప్రజలు తాగునీటి సమస్య చెప్పేవారు. దీంతో తాగునీటి సమస్యపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాం. దాదాపు రూ.15 కోట్లు వెచ్చించి నూతన వాటర్ ప్లాంట్‌ను నిర్మించడానికి కృషి చేశాను. ఈ ప్లాంట్ ప్రారంభంతో పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది. ప్రజలకు అత్యవసరమైన తాగునీటి సమస్యను పరిష్కరించాననే ఆనందం నాకు కొండంత బలాన్నిచ్చింది.

– గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్

రాత్రి సమయాల్లో ఇబ్బంది పడేవాళ్లం



అచ్చుగట్లపాలెం బొర్రావారి తోట ప్రాంతంలో నివాసం ఉంటున్నాం. మా కాలనీలో రాత్రిళ్లు 10 గంటల నుంచి వేకువజామున 4 గంటల వరకూ నీళ్లు కోసం వేచి చూసేవాళ్లం. ఈ మధ్యలో ఏదో ఒక గంట నీరు వస్తుందనే ఆశ. అలాంటిది మా ప్రాంతం దగ్గర్లోనే ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణం చేశారు. గత నెల రోజులు నుంచి ట్రైల్ రన్ వేస్తున్నారు. ఎట్టకేలకు సమస్యను పరిష్కరించారు.

– మానేపల్లి వెంకటేశ్వరరావు, అచ్చుగట్లపాలెం

పాడి రైతులకు వెన్నుదన్ను

- వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలతో ఇంటి వద్దే వైద్యం
- 1962కు ఫోన్ చేస్తే సమస్యకు పరిష్కారం





డాక్టర్ వైఎస్సార్ సంచార వాహనం వద్ద పశువులకు వైద్యం చేస్తున్న సిబ్బంది (ఫైల్)

నరసాపురం రూరల్: మూగ జీవాల ప్రాణాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలు ఏర్పాటు చేసి పశువులకు రైతుల ఇళ్ల వద్దనే వైద్య సేవలు అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తోంది. 108 తరహాలో 1962 నెంబర్‌కు ఫోన్ చేస్తే గడప వద్దకే వచ్చి పశువులకు వైద్యం చేసేలా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా వాహనాలు పాడి రైతులకు బాసటగా నిలుస్తున్నాయి. ప్రతి అంబులెన్స్‌లోనూ పశువైద్యుడు, వెటర్నరీ డిప్లమో చేసిన సహ వైద్యుడు, డ్రైవర్ (అటెండర్) ఉంటున్నారు. 1962 నంబర్‌కు ఫోన్ చేస్తే వైద్య సిబ్బంది పాడి రైతుకు ఫోన్ చేసి చిరునామాతో పాటు పశువు సమస్యను తెలుసుకుంటారు. వెంటనే పాడి రైతు చెంతకు చేరుకుంటారు.

పరీక్షలు సైతం వాహనంలోనే..

పశువుకు సంబంధించిన పేడ, మూత్రం, రక్త, పాల, గర్భస్రావ పరీక్షలతో పాటు 15 రకాల పరీక్షలు నిర్వహిస్తారు. పేడకు సంబంధించే 20 రకాల పరీక్షలు నిర్వహిస్తారు. పాడి పశువులతో పాటు మేకలు, గొర్రెలకు కూడా సంచార పశు వైద్య సేవల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు. పశు సంవర్ధక శాఖ డీడీ, ఏడీ పర్యవేక్షణలో ఈ వాహనం సేవలు అందిస్తోంది. అత్యాధునిక సాంకేతిక విలువలతో తయారు చేసిన ఈ వాహనం పశువుల పాలిట సంజీవినిగా మారింది. పశువుల పెంపకం దారులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు నియోజకవర్గ పర్యటనలో పలుమార్లు ప్రస్తావిస్తున్నారు. పశువులు అనారోగ్యానికి గురైనప్పుడు వ్యయ ప్రయాసల కోర్చి వాటిని సుదూర ప్రాంతాల్లో ఉన్న పశువైద్యశాలలకు తరలించాల్సిన అవసరం లేకుండా, పెంపకందార్లు ఆర్థికంగా నష్టపోకుండా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఈ పథకంతో పాడి రైతులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సరైన సమయంలో రక్షణ



నా గేదె రెండు కాళ్లు వాచిపోయి మేత మేయడం మానేసింది. ఏం చేయాలో? తోచలేదు. వెంటనే మా అబ్బాయి 1962 నంబర్‌కు ఫోన్ చేశాడు. వైద్య సిబ్బంది పశువు పడి ఉన్న ప్రాంతానికి వచ్చి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం నా పశువు ఆరోగ్యంగా ఉంది. డాక్టర్ వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య వాహన సేవ పెట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– ఉంగరాల కృష్ణాజీ, పాడి రైతు, కొప్పర్రు

పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ఇంటి వద్దే పశు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ సంచార పశువైద్య సేవను అందుబాటులోకి తెచ్చింది. దీనిపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి. ప్రయాస పడి సుదూర ప్రాంతాల నుంచి పశువులను ఆసుపత్రికి తీసుకుని రావాల్సిన అవసరం లేకుండానే 1962 నంబర్‌కు ఫోన్ చేస్తే పశు వైద్య సిబ్బంది మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తారు.

– డాక్టర్ వై.సుధాకర్, ఏడీ, పశు సంవర్ధక శాఖ, నరసాపురం

మార్టేరులో ఉచిత యోగా శిక్షణ



మార్టేరులో మెరిట్ విద్యార్థులను సన్మానిస్తున్న మానవతా సంస్థ సభ్యులు

పెనుమంట్ర : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పెనుమంట్ర శాఖ ఆధ్వర్యంలో నెల వారీ సమావేశం ఆదివారం మానవత కార్యాలయంలో నిర్వహించారు. అధ్యక్షుడు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి మార్టేరుకు చెందిన శ్రీవెంకటేశ్వర హాస్పటల్స్ వైద్యులు డాక్టర్ కడలి సాయిహర్ష ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మండల వ్యాప్తంగా మానవత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను, వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలను పలువురు వక్తలు కొనియాడారు. నెలవారీ సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించారు. యోగా గురువు పడాల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జనవరి 1 నుంచి మార్టేరు వరాహ స్వామి కల్యాణ మండపంలో నెల రోజుల పాటు ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి బండి ప్రసాద్, కోశాధికారి శ్రీనివాసుల మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసులరెడ్డి, మానవతా కమిటీ సభ్యులు పడాల రామచంద్రారెడ్డి, కడలి వెంకటేశ్వరరావు, కడలి సుబ్రహ్మణ్యం, కోనాల నర్సిరెడ్డి పాల్గొన్నారు.



యలమంచిలి మండలం కొంతేరులో గ్రామ కార్యదర్శి తాళ్ల సోమ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న గ్రామస్తులు

గ్రామ కార్యదర్శికి సన్మానం

యలమంచిలి: కొంతేరు గ్రామ కార్యదర్శి తాళ్ల సోమ వెంకటేశ్వరరావు శనివారం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. దీంతో గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వరరావు గ్రామంలో వివాదాలకు తావివ్వకుండా న్యాయబద్ధంగా పని చేసిన తీరును, అందించిన సేవలను గ్రామస్తులు కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కొంతేరు గ్రామ కమిటీ అధ్యక్షురాలు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్, నాయకులు నిమ్మకాయల రామకృష్ణ, పోలుకొండ ఏలియా భక్తసింగ్, కొయ్యే నాగేశ్వరరావు, లంక చిరంజీవి, కనపాల మోహనరావు ఎంపీడీఓ చివటం త్రిశూల పాణి, ఈఓపీఆర్డీ షరీఫ్, వీఆర్వో గెడ్డం చిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైయిన్ సమస్యను పరిష్కరించాలి



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును పుష్పగుచ్ఛం ఇస్తున్న రజక సంఘ నాయకులు



మార్టేరులో నాగేశ్వరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుమంత్ర: పెనుమంత్ర రజక పేటకు గోస్తనీనదిపై వంతెన నిర్మించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కరించాలని పెనుమంత్ర రజకసంఘ సభ్యులు ఆదివారం మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు కోరారు. తమపేటలో ఎంతోకాలంగా ఉన్న వంతెన సమస్యను పరిష్కరించినందుకు మీకు ఎల్లప్పుడూ కృతజ్ఞతగా ఉంటామని రజకపేట మధ్యలో ఉన్న డ్రైయినేజీ సమస్యను రైతులకు ఇబ్బందులు లేకుండా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. గ్రామాన్ని సందర్శించి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పెనుమంత్ర రజక సంఘం అధ్యక్షులు జంప రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అంగర నాగరాజు, పాలమూరు ఆంజనేయులు, మాగాపు రమేష్, వెంప వీరన్న, పాలమూరు వెంకటస్వామి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మార్టేరు గ్రామానికి చెందిన వెలగలేరు సొసైటీ డైరెక్టర్ చోడగిరి నాగేశ్వరరావు అకాల మృతిపై మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తీవ్ర విచారం వ్యక్తం చేసారు. ఆదివారం నాగేశ్వరరావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. పాలమూరులో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చెన్నం శ్రీను కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మార్టేరు సర్పంచ్ మట్టాకుమారిరాము, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, పాలమూరు సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, ఉపసర్పంచ్ కలిదిండి దినేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సీఎం జగన్‌తో మరింత సంక్షేమం



ఆచంటలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల

పెనుగొండ: కొత్త సంవత్సరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మరింత సంక్షేమాన్ని అందించనున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వైట్ల కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆచటలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఉల్లం జ్యోతి రామానుజం, తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, బోడపాటి బుల్లియ్య, మనవర్తి విజయ్‌కుమార్, మండేలా శ్రీనివాస్, దేవిరెడ్డి రాంబాబు, వస్కా ఉమేష్, సాక మహేష్ బాబు, మూడకల నాని బాబు, దేవరపు సూర్యనారాయణ, నారిన శ్రీనివాస్, విశ్వనాథం భగత్‌కుమార్ పాల్గొన్నారు.

తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి



పెనుగొండలో ఆహ్వాన పత్రాలు విడుదల చేస్తున్న సభ్యులు

పెనుగొండ: తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో నిర్వహించే రెండో తెలుగు ప్రపంచ మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం పెనుగొండలోని విద్యాసంస్థలు ఎస్వీకేపీ అండ్ కేఎస్ రాజు కళాశాల, ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాల, బాలికోన్నత పాఠశాలల్లో ఆహ్వాన పత్రాలు విడుదల చేశారు. తెలుగు గొప్పతనాన్ని ప్రపంచ మహాసభలు ద్వారా చాటి చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ వైవీవీ అప్పారావు, కేవీ సూర్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పెండ్యాల భరణీ కుమార్, నీహారిక, చదవుల సుబ్రహ్మణ్యం, రమ్యసాహితీ సంస్థ వ్యవస్థాపకులు ఎమ్మార్వీ సత్యనారాయణ మూర్తి, ప్రముఖ కథకులు ఎన్‌కే నాగేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో దేశ విదేశాలలో అనేక మందికి యోగ విద్యను అందిస్తున్న ఆరా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కరిబండి రామకృష్ణ ఆదివారం విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠంలో పలువురిని సత్కరించారు.

అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు

అత్తిలి: అయ్యప్ప స్వామి ఆభరణాలు ఊరేగింపు ఉత్సవం ఆదివారం అత్తిలిలో వైభవంగా నిర్వహించారు. అత్తిలి శివాలయం సమీపంలోని అయ్యప్పస్వామి దేవాలయం నుంచి స్వామివారి ఆభరణాల పెట్టెను మేళతాళాలు, పేటతుళ్లి ఆడుతూ అయ్యప్ప భక్తులు గ్రామంలో ఊరేగింపు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆభరణాల ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఆలయాన్ని పుష్పాలతో విశేషంగా అలంకరిస్తామని నిర్వాహకులు తెలిపారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

అత్తిలి: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అత్తిలి మండలం వరిఘేడు గ్రామంలో ఆదివారం వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం కేంద్రం చేసిన చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని సంఘ జిల్లా అధ్యక్షుడు ఏఎన్ఎస్ సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కొటికలపూడి చిట్టి వెంకయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు అద్దాల జానకి, నతానియేలు, ఏవీ కృష్ణారావు, ఈదర ప్రసాదరావు, పీవీవీ శేషాచార్యులు, టీవీఎస్ సన్యాసిరావు, జి వెంకట్రావు, ఎం అలివేలుమంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

18 మందికి ఉచిత వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంచార వైద్యశాల ద్వారా ప్రతి ఆదివారం నిర్వహించే ఉచిత వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 18 మంది వృద్ధుల ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఏ కరుణాకర్ చౌదరి తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్ తణుకు పట్టణం, కె సావరం గ్రామాల్లో పర్యటించి వృద్ధులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు షేక్ మస్తాన్ ఆర్థిక సహాయంతో ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోశాధికారి ఆర్జి భాస్కరరావు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.